PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 51 ఎడిటర్: సయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 17 ఫిబ్రవరి 2026


## నేటి నుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు




## సిఎం చంద్రబాబుతో తుమ్మల భేటీ




### ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం

# గర్వకారణం

### ప్రపంచ దేశాలకు ప్రధాని మోదీ ఆహ్వానం





## బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

### పలు రంగాల్లో ఆయనతో చర్చిస్తున్నాం

### ఎక్స్ వేదికగా ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి



## శబరిమల తదితర ప్రాంతాల్లో

# మహిళలకు ప్రవేశం

### విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం

### ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(పిసిడబ్ల్యూ న్యూస్):** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన 67 పిటిషన్లపై త్వరలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. పలు మతపరమైన ప్రదేశాలలో మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ మిగతా2లో...

## గందరగోళంగా మున్సిపల్ చైర్మన్ల

# ఎంపిక

### మెజార్టీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు హస్తగతం

### ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా

### హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం

### ఎక్స్ అఫిషియో సభ్యుల బలంతో కాంగ్రెస్ పైచేయి


### ఏడు కార్పొరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్

### కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన

### కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి

### కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా



**హైదరాబాద్,ఫిబ్రవరి16(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో మున్సిపల్ ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ ఆఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేంవత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పోరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగావేసింది. హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి నిజామాబాద్‌లో ఖంగు తింది. కరీంనగర్, నిజామాబాద్,రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

### ఫలితాలపై బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు

మిగతా2లో...

## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

### ● ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు ● రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధి ● మధిరలో మీడియాతో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. మిగతా2లో...

## కరీంనగర్‌పై బిజెపి జెండా

### ● మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక ● డిప్యూటి మేయర్‌గాసునీల్ రావు ఎంపిక ● బిజెపికి లాభించిన బిఆర్‌ఎస్ తటస్థ వైఖరి




**కరీంనగర్,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కించుకు నేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకో వడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహత్మ కంగా వ్యవహరించారు. కరీంనగర్ కార్పొరేష న్‌లో భాజపా అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచి నప్పటికీ మ్యాజిక్ సంఖ్యను చేరుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా.. అనే విషయంలో సందిగ్ధత కొనసాగింది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ మిగతా2లో...

## 105 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

### 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ల ఎన్నిక వాయిదా

### 84 కాంగ్రెస్ ,17 బీఆర్ఎస్, 1 బిజెపి




## ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

### - ప్రత్యేక నిధులతో ప్రాధాన్యం

### ఇస్తామన్న మంత్రి ఉత్తమ్



**నిజామాబాద్,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్)** :నిజామాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అందుకోసం నిధులు ప్రత్యేక కేటాయించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రహదారులు, అభివృద్ధి విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వబోతోందని చెప్పారు. తెలంగాణలో నిజామాబాద్ ఓ గొప్ప నగరంగా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కృషి

మిగతా2లో...

# గందరగోళంగా మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ),డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ) ఎన్నియ్యారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) ఎన్నికయ్యారు. ఇక్కడ ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌పై పాగా వేశారు. నిజానికి బిజెపి మెజార్టీ సీట్లు సంపాదించిన లాభం లేకుండా పోయింది. రామగుండం కార్పొరేషన్‌లో మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)లు ఎన్నియ్యారు. నల్గొండ కార్పొరేషన్ మేయర్: ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)లు ఎన్నికయ్యారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్: ధరణి మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్: మూడ్ గణెళిశ్ (సీపీఐ)డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్) ఎన్నికలయ్యారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులుపై సీపీఐ, కాంగ్రెస్ ఒప్పందం చేసుకున్నాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్గా గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: ఎం సురేందర్ రెడ్డి (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇకపోతే హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక పాలకమండలి ఎన్నికను వాయిదావేస్తున్న ట్లు అధికారులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, ఇంద్రేశం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు, జనగామ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, ఇబ్రహీం పట్నం, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ బల్దియాలో చైర్మన్, వైస్ చైర్మనేపేర్లు ఇంకా ఖరారు కాలేదు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. 12 మంది కౌన్సిలర్లకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు, ఒక్క ఇండి పెండెంట్ కౌన్సిలర్ మాత్రమే సమావేశానికి హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా నలుగురు బీజేపీ సభ్యులు, నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైరాజరయ్యారు. దీంతో కోరం లేక ఎన్నికలు వాయిదా వేశారు. బీజేపి, బీఆర్ఎస్ ల మధ్య జరిగిన మంతనాలు సయోధ్య కుదరలేదని తెలుస్తోంది.

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ శ్రేణులు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సుమారు రెండు గంటలు సేపు అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఉదయం 10.30గంటలు కు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాల్సిన కౌన్సిలర్లు..12.00 గంటల వరకు కూడా ఎవరు రాలేదు. దీంతో కోరం లేకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మందమర్రి తహసీల్దార్, ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతులకు ప్రభుత్వం తీపి కబురు

**● సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల**

**హైదరాబాద్,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది.

ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కరీంనగర్‌పై బిజెపి జెండా

(మొదటి పేజీ తరువాయి)

రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించారు. మేయర్ పదవి కోసం ఇరువర్గాలు భాజపా, కాంగ్రెస్ మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని భాజపా దక్కించుకోవడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థికి 21 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. బీఆర్ఎస్ తటస్థంగా వ్యవహరించింది. బీఆర్ఎస్ ఎటువైపు మొగ్గు చూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది.

ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతం త్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించక పోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

## 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక

**హైదరాబాద్,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ వ్యాప్తంగా 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక పక్రియ పూర్తయింది. మరో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. 17 బీఆర్ఎస్ చేజిక్కించుకుంది. ఒక స్థానంలో భాజపా విజయం సాధించింది. మూడు చోట్ల స్వతం త్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 116 మున్ని పాలిటీలకు ఈ నెల 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఫలితాల సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజార్టీ కనబరచగా.. 36 స్థానాల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. కాగా, వివిధ పార్టీల మధ్య పొత్తులు, స్వతంత్ర అభ్యర్థులమద్దతుతోకొన్నిమున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు.

## సిఎం చంద్రబాబుతో తుమ్మల భేటీ



**అమరావతి,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అమరావతిలో సమావేశం అయ్యారు. ఈభేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని మంత్రి తుమ్మల కోరారు. తిరుమలలో తెలంగాణకి 5 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబుని తుమ్మల కోరారు. ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించాలని సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85శాతం నిధులను విడుదల చేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా సత్తుపల్లి, కొవ్వూరు రైల్వేలైన్, పెనుబల్లి, అమరావతి రైల్వేలైన్ నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు. భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి.. ఏపీలో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంత్రి తుమ్మల కోరారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ద డమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 'నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడం అభివృద్ధికి సంకేతమని అన్నారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు. అయితే బీజేపీని ఓడించేందుకు బీఅర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు.

# ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

# బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

**అమరావతి,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.

# శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టేందుకు 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టడానికి ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఈ అంశంపై ఏప్రిల్ 7న ఉదయం 10.30 గంటలకు విచారణ ప్రారంభమవుతుందని తెలిపింది. శబరిమలతో పాటు దర్గాలు, మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశం, ఇతర మతస్థుల్ని పెళ్లాడే పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవడం వంటి అంశాల పైనా విచారణ జరపనుంది. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటుచేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)

అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్నదానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీకి ఉత్సాహాన్ని నింపాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

# నేటి నుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

**● రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు**


**● సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్ట్స్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

# మూడు కిలోమీటర్ల దూరంలో తాసిల్దార్ కార్యాలయం.. ప్రజలకు తిప్పలు!

## సగంలోనే ఆగిపోయిన ఎమ్మార్వో భవన నిర్మాణం అధికారుల నిర్లక్ష్యమా? కాంట్రాక్టర్ల బాధ్యతా?




**ములుగు జిల్లా, ఏటూరు నాగారం మండలం ప్రతినిధి కథనం:** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో తాసిల్దార్ కార్యాలయం బస్టాండ్ నుంచి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయం ఐటీడీఏ గెస్ట్ హౌస్‌లో కొనసాగుతుండటంతో సాధారణ ప్రజలు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ వద్ద దిగిన ప్రయాణికులు మళ్లీ ఆటోలో వెళ్లాల్సి వస్తుండగా, అక్కడ దిగిన తర్వాత కూడా మరో కిలోమీటరు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చిన్న పనుల కోసం వచ్చిన వారు సైతం తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు, మహిళలు కార్యాలయానికి చేరుకోవడం చాలా కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటో చార్జీల పేరుతో పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నా, ఇబ్బందులు మాత్రం తగ్గడం లేదని చెబుతున్నారు.

**సగంలోనే ఆగిపోయిన ఎమ్మార్వో భవన నిర్మాణం** ఏటూరు నాగారం మండల కేంద్రంలో నూతన ఎమ్మార్వో కార్యాలయ భవనం నిర్మాణం చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. అయితే ఇప్పటికీ నిర్మాణం పూర్తికాకుండా సగంలోనే నిలిచిపోయింది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా? లేక అధికారుల పర్యవేక్షణ లోపమా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుమారు 16 వేల ఓట్లతో ఉన్న పెద్ద గ్రామపంచాయతీ అయిన ఏటూరు నాగారంలో ఇలాంటి పరిస్థితి కొనసాగడం బాధాకరమని ప్రజలు అంటున్నారు.

**ఐటీడీఏ గెస్ట్ హౌస్‌లో మౌలిక వసతుల లేమి** ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయంగా ఉపయోగిస్తున్న ఐటీడీఏ గెస్ట్ హౌస్ చాలా పాతది కావడంతో భవనం పాడైపోయిన స్థితిలో ఉంది. వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు చొరబడటం, గోడల్లో చీలికలు రావడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా సిబ్బందికి తగిన బాత్రూమ్ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కటే కామన్ బాత్రూమ్ ఉండటంతో చాలా అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. తాగునీటి సమస్య, వాష్‌రూమ్‌లో నీటి లభ్యత లేకపోవడం వంటి సమస్యలు రోజువారీ పనిని మరింత కష్టతరం చేస్తున్నాయి.

**తక్షణమే కొత్త భవన నిర్మాణం పూర్తి చేయాలి** అర్ధాంతరంగా ఆగిపోయిన ఎమ్మార్వో కార్యాలయ నిర్మాణాన్ని వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలు, ఉద్యోగులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయం బస్టాండ్‌కు సమీపంలోని క్రాస్ రోడ్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని సూచిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల కష్టాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్షర చిట్ ఫండ్ డైరెక్టర్ పేరాల శ్రీవిద్య అరెస్ట్ జైలుకు తరలింపు



**హన్మకొండ, ఫిబ్రవరి 16(పిసిడబ్ల్యు న్యూస్):** అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్య ను హన్మకొండ జిల్లా సుబేదారి పోలీసులు నిన్న రాత్రి బెంగళూరు విమానాశ్రయం లో అరెస్ట్ చేశారు. జడ్జి ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. అక్షర చిట్ ఫండ్ సంస్థలో చిట్టీలు వేసిన వందలాది మంది భాదితులకు చిట్టి గడువు ముగిసిన కూడా యాజమాన్యం డబ్బులు ఇవ్వకుండా మోసం చేయడంతో చాలా మంది బాధితులు సుబేదారి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రావు పై పలు కేసులు నమోదు చేసి, రెండు సార్లు జైలుకు కూడా పంపించారు. మరో రెండు కేసుల్లో శ్రీనివాసరావు, ఆయన భార్య శ్రీవిద్య నిందితులుగా ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగు తున్నారు. శ్రీవిద్య అమెరికా నుంచి వస్తుండగా బెంగుళూరు ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి, హనుమకొండ జిల్లా జడ్జి ముందు హాజరు పరిచి నర్సంపేట జైలుకు తరలించినట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ తెలిపారు.

# ములుగు మున్సిపాలిటీ ములుగు మున్సిపాలిటీ చైర్మన్‌గా చింతనిప్పుల చంద్ర కళ, వైస్ చైర్మన్‌గా ఆసియా షాహిన్ ఎన్నిక



మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ



మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహీన్

**ములుగు జిల్లా, ఫిబ్రవరి 16(పిసిడబ్ల్యు న్యూస్):** ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నిక నిర్వహించిన అధీకృత అధికారి ములుగు పురపాలక సంఘం మరియు రాజస్వ మండల అధికారి ఎన్. వెంకటేష్ సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 20 మంది కౌన్సిలర్ లతో ఆర్డీవో వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. 06 వ వార్డు కౌన్సిలర్ ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, 14 వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ పర్యవేక్షించారు.

# బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: కేంద్ర మంత్రి బండి సంజయ్...

**కరీంనగర్,ఫిబ్రవరి16(పీసీడబ్ల్యూ న్యూస్):** బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక–మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛందా సంస్థ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కో ఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కమ్యూనిటీ మొబిలైజర్లు లత, శ్యామల, లహరి, కోమలత, శ్రీలత, ప్రభా లత తదితరులు పాల్గొన్నారు.



# వెల్నెస్ సెంటర్ సమస్యలను వెంటనే పరిష్కరించండి

- అందుబాటులో డాక్టర్ కేవలం 2 గంటలు మాత్రమే ఉంటున్నారు.?
- అవసరమైన మందులు ఉండటంలేవు
- అన్ని రకాల పరీక్షలు ప్రతిరోజు నిర్వహించాలి
- రిటైర్డ్ ఉద్యోగులకు ప్రత్యేక వసతిగది ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉద్యోగ పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వెల్నెస్ సెంటర్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా శాఖ ప్రతినిధి బృందం సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతిరోజు ఆసుపత్రిలో డాక్టర్ కేవలం రెండు గంటలు మాత్రమే ఉండి వెళ్లిపోతున్నారని దానివలన సెంటర్లో అనుభవం ఉన్న డాక్టర్ అందుబాటులో లేక పెన్షనర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి జిల్లాలో కేవలం ఖమ్మంలో మాత్రమే వెల్నెస్ సెంటర్ ఉండటం వలన సుదూర ప్రాంతం నుండి వచ్చిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అవసరమైన అన్ని మందులు కూడా అందుబాటులో ఉండటం లేదని, ప్రతిరోజు అన్ని రకాల పరీక్షలు నిర్వహించడంలేదని, ఆసుపత్రి ఆవరణలో ఉద్యోగులు వేచి ఉండటం కోసం తగిన వసతి కూడా లేదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ పరిశీలించి వెల్నెస్ సెంటర్ అన్ని వసతులతో, అందరికీ అందుబాటులోకి ఉండే విధంగా వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా శాఖ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసింది. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు గోపాల్, కార్యదర్శి వెంకట్ నారాయణ, ఉపాధ్యక్షులు ఎస్. పూర్ణచంద్రరావు, జిల్లా నాయకులు ఖాజా మొయినుద్దీన్, పి జానయ్య, ఖమ్మం నగర శాఖ నాయకులు రాధాకృష్ణ, డి. రమేష్, సత్యనారాయణ, పని, రాజ్ కుమార్, శంకర్, రమణ యాదవ్, డీకే శర్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# శివక్షేత్రాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక పూజలు...




**ఇల్లంతకుంట,ఫిబ్రవరి16(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతరలో భాగంగా సోమవారం నిర్వహించిన శాంతిహోమం, బలిహరణం, మహా పూర్ణాహుతి కార్యక్రమాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తదుపరి ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, కోలపురి అంతగిరి, సురేందర్ రెడ్డి, పాశం రాజేందర్, సుధగోని తిరుపతి గౌడ్, కేతిరెడ్డి వెంకటరెడ్డి, నవీన్, వల్లంపట్ల అనిల్, ఎం.రాజు,ప్రభాకర్, వెంకట్ తోపాటు ఆలయ అర్చకులు పవన్ శర్మ, విఠల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లంతకుంటలో...** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో మహాశివరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై స్వామివారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. తీర్థప్రసాదాలతోపాటు అశీర్వచనాలు అంద జేశారు. అదుపరి ఆయన అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, స్థానిక సర్పంచ్ రాజుతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ డ్రైవర్‌కు అస్వస్థత

- తప్పిన పెను ప్రమాదం. 50 మంది ప్రాణాలు కాపాడాడంటూ ప్రశంసలు



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 16 ( ఆంధ్రప్రదేశ్: పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరులో పెను ప్రమాదం తప్పింది. పలమనేరు డిపోకు చెందిన పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు దాదాపు 50 మందికి పైగా ప్రయాణికులతో పుంగనూరు నుండి మదనపల్లికి చేరుకోవాల్సి ఉండగా మార్గమధ్యంలోని పుంగనూరులో డ్రైవర్ అస్వస్థతకు గురయ్యారు. బస్సును నడుపుతున్న బస్సు డ్రైవర్ రమేష్ అప్రమత్తమై స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బస్సును నిలిపివేశారు. బస్సులో ఉన్న కండక్టర్ డ్రైవర్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చాకచక్యంగా బస్సును ఆపిన డ్రైవర్ ను ప్రయాణికులు, స్థానికులు ప్రశంసలు అందించారు. అప్రమత్తంగా డ్రైవర్ నడుచుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు : ఫిబ్రవరి 16 ( ఆంధ్రప్రదేశ్: పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** శక్తి స్వరూపిణి శ్రీ బోయకొండ గంగమ్మను తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదివారందర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మండపంలో వేద ఆశీర్వాదం, గంగమ్మ మెమొంటోను అందించి సత్కరించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది వైసిపి నాయకులు పాల్గొన్నారు

## కన్నాయిగూడెంలో రాజకీయ కలకలం కాంగ్రెస్‌కు నామా కరంచంద్ గాంధీ రాజీనామా



**కన్నాయిగూడెం ,ఫిబ్రవరి 16(పిసిడబ్ల్యు న్యూస్):** కన్నాయి గూడెం మాజీ ZPTC నామా కరంచంద్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం ములుగు జిల్లా రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఇటీవల దిగ్గజ కాంగ్రెస్ నేత నల్లెల్ల కుమార్ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వలేదన్న అంశంపై మంత్రి సీతక్క వ్యవహారశైలిపై అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామం యాదృచ్ఛికమా? లేక నల్లెల్ల కుమార్ కుటుంబానికి జరిగిన అవమానానికి నిరసనగా తీసుకున్న నిర్ణయమా? అన్న చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది. అయితే, నామా కరంచంద్ గాంధీ మాత్రం వ్యక్తిగత కారణాల వల్లే కాంగ్రెస్ పార్టీకి, అలాగే క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని స్పష్టం చేశారు. గత 7 సంవత్సరాలుగా తనకు సహకరించిన మంత్రి జిల్లా అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను ఏ ఇతర పార్టీలో చేరే ఉద్దేశం లేదని వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఆయన అనుచరులు మాత్రం వేరే వాదన వినిపిస్తున్నారు.

# బీజేపీ కార్పొరేటర్‌లకు తిమ్మాపూర్‌లో ఘన స్వాగతం....





**కరీంనగర్16 ఫిబ్రవరి(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తిమ్మాపూర్ తిమ్మాపూర్ హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తున్న బీజేపీ కి చెందిన కరీంనగర్ కార్పొరేటర్ లకు తిమ్మాపూర్ బీజేపీ కార్యకర్తలు నుస్తులాపూర్ రోడ్ వద్ద సోమవారం ఘన స్వాగతం పలికారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తున్న కార్పొరేటర్ ల వాహనాలపై పూలు జల్లి,అనంతరం టపాసులు పేల్చి బీజేపీ జిందాబాద్, జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ గా బయలుదేరి మేయర్ గా కొలకాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ గా సునీల్ రావు ల ప్రమాణ స్వీకారనంతరం జరిగిన సంబరాల ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్ జిల్లా ఈసి మెంబర్ బూట్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, బండి సాగర్, ఉప్పులేటి జీవన్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,అందె శేఖర్,దేవేందర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య,కోతి రాజు,సాగర్,ఓబీసి ఈసి మెంబర్ కొయ్యడ శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,స్వామి,శివ,కాల్వ శ్రీనివాస్, సునీల్ రెడ్డి,పుట్ట ఓంకార్,బండి అఖిల్, మహేష్, సుగుణాకర్ తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానం ఎంతో పుణ్యకార్యం: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్





**మహబూబాబాద్ ఫిబ్రవరి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పది మందికి పంచి పెట్టడమే మహాదానమని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే శ్రీరామచంద్ర నాయక్ అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని ఆయన పేర్కొన్నారు. కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పండుగ సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవిలో శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో పుణ్యమైందని అన్నారు. ఓ సంస్థను స్థాపించి... గత 10 సంవత్సరాలుగా విజయవంతంగా అన్నదానం నిర్వహించడం ఆషామాషీ కాదన్నారు., ఎంతో సేవా తత్పరరత ఉన్నవారికే అది సాధ్యం అవుతుందన్నారు. కురవి శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు చరిత్రలో ఓ మైలురాయి అని అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత దానధర్మాలకు కేటాయించాలని సూచించారు. అన్నింటికంటే దైవ కార్యంలో నిమగ్నులవ్వడం కొందరికే వీలవుతుందని, అ కొందరిలో శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు అందిస్తున్న సేవ ఆదర్శప్రాయమన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన, హాజరైన ప్రముఖులను ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ తాము కేవలం నిమిత్త మాత్రులమేనని, అంతా దైవానుగ్రహమేనని తెలిపారు. బంధుమిత్రుల, దాతల సహకారం తమలో సేవాభావాన్ని పెంచిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కె. రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎస్.సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్ మేకల దామోదర్ రెడ్డి, ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లికార్జున్, డి. జనార్దన్ రెడ్డి, శ్రీ వీరభద్రసేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్, కాసుల శ్వేత, శకుంతల, నర్రా దేవేందర్, విజయ్ భారతి, కొండూరు వినోద్ కుమార్, సంజన, విశ్వనాథం, విజయ, సంధ్య, శ్యామ్, అండాలు, రాణి, కాసుల రమణ, స్రవంతి, కాసుల మల్లికార్జున్, స్వాతి, కాసుల చంద్రుడు, లక్ష్మీ, మౌనిక, నర్రా సాయి, కిషోర్, శివానిలు పాల్గొన్నారు.

## వైభవంగా లింగోద్భవ పూజలు





**హైదరాబాద్ ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి ఆలయాల్లో లింగోద్భవ పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. లింగోద్భవ మూర్తికి ఆర్ధరాత్రి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. కాచిగూడ నెహ్రూనగర్ లోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో భక్తులు లింగోద్భవ వేళ దీపాలు వెలిగించి హారతులు ఇచ్చారు. సర్వేశ్వరుడు మహా లింగాకృతునిగా ఆవిర్భవించిన సమయాన్ని లింగోద్భవంగా ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. కాచిగూడలోని శివాలయాల్లో ఏక రుద్రాభిషేకం, కళ్యాణోత్సవంతో పాటు లింగోద్భవ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు. తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నేత, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన పురపాలక 'పాలకులు'

- నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్ (సీపీఐ), డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలిత (కాంగ్రెస్)లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు తెలుపుతూ.. వారంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు. పట్టణాల్లోని ప్రతి వార్డు, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కూడిన పూర్తి పాలకవర్గం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులు, డివిజన్లలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# మధిర మున్సిపల్ పీఠం హస్తం కైవసం

- చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నిక
- హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ఎక్స్ అఫీషియో ఓటు వినియోగం





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు. **ముందుగా అభినందనల వెల్లువ** అంతకుముందు, మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. **ప్రమాణ స్వీకారం.. ఎక్స్ అఫీషియో ఓటు** ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు. **అభివృద్ధికి బాటలు వేస్తాం: భట్టి** ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# కళ్యాణంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చింది: కీర్తి సంతోష్ రాజ్

- ఘనంగా శ్రీ మాతా గోవింద మాంబా సమేత పోతులూరివీరబ్రహ్మేంద్ర స్వామి, పార్వతీపరమేశ్వరుల కళ్యాణం





**ఉప్పల్ ఫిబ్రవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనివాసపురం కాలనీలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా శ్రీ మాతా గోవింద మాంబా సమేత శ్రీ పోతులూరివీరబ్రహ్మేంద్ర స్వామీ మరియు పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్ వీణా దంపతులు,పెరికేటి సుధాకర్ చారి లలిత దంపతులు,యాలాల వంశీధర్ జాహ్నవి దంపతులు,చిట్టోజు బ్రహ్మాచారి ధనలక్ష్మీ దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, కార్యక్రమం ఏర్పాటు చేసిన గుడి కమిటీ సభ్యులకు మరియు దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు పత్తిపాక శాంతనాచార్యులు,పత్తిపాక శ్రీధరాచార్యుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భైరోజు రామస్వామి చారి,యాలాల వెంకటేశం చారి, వేములవాడ నరసింహ చారి, కోర్ కమిటీ సభ్యులు,గౌరవ సలహా దారులు,శ్రీవిశ్వకర్మ సంఘం రామంతాపూర్ సభ్యులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్






## •వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి

**కల్లూరు, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ గా ధారావత్ మోహన్, వైస్ చైర్మన్ గా శీలం కోటేశ్వరి లు ఎన్నికయ్యారు. మేజర్ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులలో 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ, 7 స్థానాలు బీఆర్ఎస్ పార్టీ ,1 స్థానం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలుపొందడంతో స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ కల్లూరు మున్సిపాలిటీ హస్తగతం చేసుకుంది.గెలవగానే హైదరాబాద్ కు తరలి వెళ్లి రిసార్ట్ లో మకాశీ మేసి ఈరోజు ఉదయానికి మున్సిపాలిటీకి చేరుకున్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రాజేశ్వరి అధ్యక్షతన 20 మంది మండలి కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార అనంతరం రాజ్యాంగబద్ధంగా ఎన్నక చేయబడిన కౌన్సిలర్లకు ప్రమాణ పత్రాలను డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రాజేశ్వరి అందజేశారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకకు 12:30 గంటలకు సమయమును ఏర్పాటు చేస్తున్నామని తెలియజేయగా కాంగ్రెస్ పార్టీలోని 13 మంది కౌన్సిలర్లు ఏకాభిప్రాయంతో ఎన్నికల అధికారుల సమక్షంలో కౌంటింగ్ ఏర్పాటు చేయగా చేతులెత్తి వారి మద్దతు తెలపాలని ప్రకటించడంతో చైర్మన్ గా దరావత్ మోహన్ నాయక్ ను సమావేశంలో పాల్గొన్న అందరూ మద్దతు తెలపడంతో చైర్మన్ గా ఆయనను ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ గా శీలం కోటేశ్వరి లను సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా చేతులెత్తి ఆమోదించడంతో అధికారులు వైస్ చైర్మన్ గా కోటీశ్వరీ ని ప్రకటించారు. ఓటింగ్లో సభ్యుల మద్దతు ప్రకటించడంతో ఎన్నిక చేయబడిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమశీ అనంతరం ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన ధరావత్ మోహన్ నాయక్ ను చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మండలి కౌన్సిలర్ కాంగ్రెస్ సభ్యులను శాలువలతోను, పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించారు. మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత గొప్ప అవకాశాన్ని నాకు కల్పించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్,ప్రజలకు రుణపడి ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలియజేసాడు. ముందస్తుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో పురపాలక సంఘం కార్యాలయం వద్దకు చేరుకొని కల్లూరు సిఐ ముత్తు లింగయ్య ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉదయం నుంచి ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు కేరింతలుతో ఆనంద ఉత్సాహాలతో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి.. సంక్షేమం.. ప్రజల అచంచల విశ్వాసం!

**మున్సిపల్ తీర్పుతో విపక్షాల నోళ్లు మూత..**

**మున్సిపల్ పోరులో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్'..**

**ఇది ప్రజా తీర్పునకు నిదర్శనం!**

**మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా, మధిరలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ.. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు. **2047 విజన్.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. **ఉద్యోగాల కల్పనే లక్ష్యం** పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికి మున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్యూర్ - క్యూర్ - రేర్" విధానంతో ముందుకు సాగుతున్నారు. ఋన్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడానికి మరియు పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్యూర్ - క్యూర్ - రేర్" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ, నూతనంగా గెల్చిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మధిరను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం..

**• రాజకీయాలకు తావులేకుండా అభివృద్ధి!**

**• త్వరలో డెవలప్‌మెంట్ కమిటీ' ఏర్పాటు**

**• ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేయబోం**

**• కాంగ్రెస్ - టీడీపీ కూటమి వాగ్దానాలన్నీ అమలు చేస్తాం • మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లాలోని మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక 'రోల్ మోడల్'గా, నివసించడానికి అత్యంత అనువైన 'మోస్ట్ లివబుల్ టౌన్'గా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో మున్సిపల్ నూతన పాలు ఒక వర్గం ఎన్నిక తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చిన ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేయబోమని, అత్యంత బాధ్యతగా ఈ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన అపారమైన నమ్మకాన్ని గౌరవిస్తూ, అత్యంత బాధ్యతగా ఈ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. "అభివృద్ధి, సంక్షేమం, పారదర్శకత.. ఈ మూడు సూత్రాలతో మధిర పట్టణ వాసులకు మెరుగైన పాలన అందిస్తాం. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ - తెలుగుదేశం కూటమి అభ్యర్థులు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తూచా తప్పకుండా అమలు చేసి మధిర ప్రజల రుణం తీర్చుకుంటాం" అని ఆయన పేర్కొన్నారు. **రాజకీయాలు పక్కన పెట్టండి..** మధిర పట్టణాన్ని భవిష్యత్తు తరాలకు ఒక 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దడమే తమ తక్షణ కర్తవ్యమని వెల్లడించారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. "పదవులు చేపట్టాక ఇక రాజకీయం ఉండకూడదు. 'నో పాలిటిక్స్ - ఓన్లీ డెవలప్‌మెంట్' అనే నినాదంతో పని చేయాలి. పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చడానికి ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగాలి" అని సూచించారు. **అభివృద్ధి కమిటీ ఏర్పాటు** భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచేలా మధిరను అభివృద్ధి చేసేందుకు పట్టణంలోని పెద్దలు, మేధావులతో రాజకీయాలకు అతీతంగా ఒక 'డెవలప్‌మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కమిటీ పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి నూతన పాలకవర్గానికి తగిన సలహాలు సూచనలు ఇస్తుందన్నారు. వీరి సలహాలు, సూచనలతో పట్టణ రూపురేఖలు మార్చి, రాష్ట్రంలోనే మధిరను ఒక మోడల్ టౌన్‌గా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి 15 రోజులకు లేదా నెలకు ఒకసారి అభివృద్ధి పనులపై తానే స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ఇందుకోసం ఒక ప్రత్యేక క్యాలెండర్‌ను ఫిక్స్ చేసుకుని, ప్రణాళికాబద్ధంగా పట్టణ రూపురేఖలు మారుస్తామని చెప్పారు. ప్రతిభావంతంగా పనిచేసి మధిరను ప్రగతి పథంలో అగ్రస్థానంలో నిలపాలని పాలకవర్గానికి ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ మీడియా సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ, నూతనంగా గెల్చిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కుటుంబ విలువలను కాపాడుకోవాలి

**- సిరిపురం సర్పంచ్ సెట్టిపల్లి శ్రీనివాసరావు**

**- కెజి సిరిపురంలో 'ఐనాలావారి విజయోత్సవ సభ'**

**- ముఖ్య అథిధిగా హాజరైన గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు**

**- వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన ఐనాల ఆత్మీయులు**





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉత్తమ సమాజ నిర్మాణానికి పునాదిలాంటి కుటుంబ విలువలను కాపాడుకుంటూ తరువాత తరానికి వారసత్వంగా అందించాలని ఖమ్మం జిల్లా, మధిర కనకగిరి సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు అన్నారు. కెజి సిరిపురం గ్రామంలో జరిగిన ఐనాలవారి ఆత్మీయ సమ్మేళన విజయోత్సవ సభలో ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మూడుతరాల కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి తరం పిల్లలకు పెద్దలపట్ల గౌరవం, ఒకరినొకరు సహకరించుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడేలా ఎదిగే తత్వాన్ని కుటుంబ సభ్యులు బాధ్యతగా తీసుకోవడం ఇతర కుటుంబాలకు ఆదర్శనీయమన్నారు. కుటుంబం అంటేనే సమాజ నిర్మాణానికి పునాది అన్నారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ సహకారంతో ముందుకు సాగిపోయే సంస్కృతిని తర తరాలకు అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ఐనాల వారి కుటుంబ సభ్యుల కార్యక్రమాలు ఇతరులకు దిక్సూచిగా ఉన్నాయన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం పచ్చగా ఒకరి ఎదుగుదలకు మరొకరు సహకరించుకుంటూ మొత్తంగా గ్రామాభివృద్ధిలో పాలుపంచుకునేలా చేస్తూ వివాదరహితంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కుటుంబ విలువలు నానాటికి క్షిణీస్తున్నాయని, ఫలితంగానే మానవ సమాజంలో అభివృద్ధి నిరోధక సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని వీటన్నింటిని నిరోధించే సాధనంగా కుటుంబ వ్యవస్థ బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో చిన్న పెద్ద ఐక్యంగా ముందుకు సాగేలా కార్యచరణ ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. గ్రామంలో అన్ని కుటుంబాలు సోదర భావంతో కలిసిపోయి ఒకరి ఆలోచన మరొకరు గౌరవించుకుంటూ వసుదైక కుటుంబం గా మారాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్ ఐనాల రాములు సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కనకరత్నం, శ్రీనివాసరావు, క్వాలిటీ ఇంజనీర్ కిరణ్ కుమార్, ప్రవీణ్, ప్రముఖ కవి రచయిత సైదులు ఐనాల, తెలుగు ఉపాధ్యాయుడు భరత్ కుమార్, గురుమూర్తి, కృష్ణ సుధాకర్, దయాకర్, విద్యాసాగర్, రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఆర్.వి ఫౌండేషన్ క్రికెట్ పోటీలు

**మేడిపల్లి /ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పీర్జాదిగూడలో నిర్వహించిన బాక్స్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలో విజేతగా నిలిచిన పీర్జాదిగూడ జట్టుకు 20,000/- నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్ అప్ టీం రెడ్ స్కోరపియన్స్ జట్టుకు 10,000/- రూపాయల నగదుతో పాటు ట్రోఫీ, బెస్ట్ బ్యాట్స్మెన్ సమీర్, బెస్ట్ బౌలర్ రాహుల్ లకు ప్రత్యేక బహుమతులు అందించారు. పీర్జాదిగూడ మేడిపల్లి డివిజన్లో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి యువకుల్లో ప్రోత్సాహం నింపేందుకు ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ 26 డివిజన్ ల ఇంచార్జులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వతాపూర్ యువకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం







**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మరియు వార్డు సభ్యులు నారపోగు కాటమ్మ, పింగులు తిరుపతయ్య, నారపోగు నాంచారిలను సోమవారం ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా, మధిర కేజీ సిరిపురంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో వార్డు సభ్యులు మాట్లాడుతూ... గ్రామంలోని కాలనీలో నెలకొన్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ విభేదాలు లేకుండా అభివృద్ధిలో ఐక్యంగా ముందుకు సాగి కాలనీలోని అన్ని సమస్యలను తీర్చుకొని ఆదర్శనీయంగా ఉండాలని, ఈ సందర్భంగా కవి, రచయిత ఐనాల సైదులు సూచించారు. అదేవిధంగా కాలనీవాసులకు రీడింగ్ రూమ్, పాఠశాలలో గ్రంథాలయ నిర్మాణం తదితర విద్యాసంబంధ కార్యక్రమాలను మరింత వేగవంతంగా నిర్వహించాలని కోరారు. చదువు అనే ఆయుధాన్ని పిల్లలకు అందిస్తే జ్ఞానవంతమైన సమాజ నిర్మాణం సులభం అవుతుందని ప్రజా ప్రతినిధులను కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

**రామన్నపేట ఫిబ్రవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** రాయపురంలి గ్రామానికి చెందిన బొజ్జ ఆశయ్య సావిత్రమ్మల కుమారుడైనటువంటి బొజ్జ తరుణ్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులను మెరుగుపరచాలి

- వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి
- రబీ సీజన్ ధాన్య సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేయాలి
- జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు, రబీ ధ్యానం కొనుగోలు, రోడ్డు భద్రత పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజలకు అందించే వైద్యసేవలు, రబీ ధాన్యం సేకరణ, వేసవిలో త్రాగునీటి చర్యలు, రోడ్ సేఫ్టీ పనుల పురోగతి, గ్రామ పంచాయతీ భవనల నిర్మాణాలు, జిల్లా అధికారుల హాజరు లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. గైర్హాజరు, విధులందు నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో గ్రామ పంచాయతీలకు భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో భవనాల నిర్మాణం చేపట్టవచ్చుని, ఈ దిశగా మంజూరు పొందేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్‌ల మరమ్మత్తులు, నీటివనరుల గుర్తింపు పూర్తి చేయాలన్నారు.రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సిద్ధంగా ఉండాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రమాద ప్రాంతాల్లో రోడ్డు భద్రతా పనులు వేగవంతం చేయాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ఆధారంగా గుర్తించిన ప్రధాన 30 బ్లాక్ స్పాట్ లలో స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై లైన్ మార్కింగ్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో జడ్పీ సీఈఓ దీక్షా రైన, ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందునాయక్, జిల్లా పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డిపివో రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిజెపికి మేయర్ పదవి దక్కడానికి కారణం బండి సంజయ్ కాదు.. బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగులనే...

**బిజెపి.. బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం నేటి ఫలితంతో బహిర్గతమైంది**

**బిఆర్ఎస్ తటస్థంగా ఉండటం కరీంనగర్ చరిత్రలో చీకటి రోజు**

**స్వలాభం కోసం కోట్లాది రూపాయలు తీసుకొని బిఆర్ఎస్ ను.. బిజెపికి తాకట్టు పెట్టారు**

**ముస్లిం మహిళా కార్పొరేటర్ ను బిఆర్ఎస్ అవమానించిన పద్ధతి సరికాదు**

**హైకమాండ్ ఆదేశాలతో కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంఐఎం మద్దతునిచ్చింది**

**4గురు ఎంఐఎం కార్పొరేటర్లు 40మంది కార్పొరేటర్లతో సమానం**

**రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గెలిచిన.. ఓడిన డివిజన్లను బాధ్యతతో అభివృద్ధి చేస్తాం**

**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**




**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి కరీంనగర్ బలపడటానికి, బిఆర్ఎస్ కు సంబంధించిన కార్పొరేటర్ లను ఎన్నికల ముందు బిజెపిలోకి పంపించి, బిజెపికి నగర మేయర్ పదవి దక్కడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరోక్షంగా సహకరించారని, మేయర్ పదవి బిజెపికి దక్కడానికి కారణం బండి సంజయ్ ఘనత ఏమి లేదని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారం వల్లనే సాధ్యమైందని, బిజెపి, బిఆర్ఎస్ ఫెవికాల్ బంధం, నేటి మేయర్ ఎన్నికకు సంబంధించిన అంశంతో నగర ప్రజల ఎదుట బహిర్గతమైందని, ఈ లోపాయ కారి ఒప్పందాలు, చీకటి పొత్తులు కరీంనగర్ చరిత్రలో చీకటి రోజు అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మేయర్ ఎన్నిక అనంతరం సోమవారం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. స్వలాభం కోసం, రాజకీయ అవసరాల కోసం, కోట్లాది రూపాయలను వెనుక నుంచి తీసుకొని, కరీంనగర్ ప్రజల భవిష్యత్తును బిజెపికి, బిఆర్ఎస్ పార్టీ తాకట్టు పెట్టిందని ఆరోపించారు. మేయర్ కావడానికి కాంగ్రెస్ పార్టీతో క్యాంపు రాజకీయాలు చేసి తీరా సమయానికి బిజెపి మంత్రి బండి సంజయ్ ముందు ఎమ్మెల్యే గంగుల మౌనం వహించి మోకరిల్లడం బిఆర్ఎస్, బిజెపి కుట్ర రాజకీయాలను నగర ప్రజలు గ్రహించాలన్నారు. మేయర్ పదవికి సంబంధించి ఓటింగ్లో తటస్థంగా ఉండి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముస్లిం మహిళా కార్పొరేటర్ పేరును ప్రతిపాదించగానే ఆగ మేఘాల మీద బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు లేచి వెళ్లిపోవడం చూస్తుంటే బిజెపి కంటే ముస్లింలకు అత్యంత ప్రమాదకరం బిఆర్ఎస్ పార్టీని కనిపిస్తుందని అర్థం చేసుకోవచ్చన్నారు.

టిఆర్ఎస్ పార్టీ అవలంబించిన విధానం ముస్లిం మహిళా కార్పొరేటర్ ను ఘోరంగా అవమానించడమేనని చెప్పారు. బిజెపికి, బీఆర్ఎస్ మద్దతునిచ్చిన తీరును చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యంలో చీకటి రోజని అభివర్ణించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హై కమాండ్ ఆదేశాలతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులకు మాత్రమే, ఎంఐఎం పార్టీ నలుగురు కార్పొరేటర్లు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. నలుగురు కార్పొరేటర్లు ఎంఐఎం పార్టీలో ఉన్నామని కృంగిపోమని, 40 మంది కార్పొరేటర్లకు సమానంగా నగరవ్యాప్తంగా దళిత, బిసి, ముస్లిం డివిజన్ల అభివృద్ధికై పని చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గెలిచిన ఓడిన డివిజన్లను అలుపెరగకుండా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్లు ఆతిన, మాజిద్ హుస్సేన్, ఇబ్రహీం, మొహసిన్ మోహియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఏకగ్రీవం




**• పట్టణాభివృద్ధికి నూతన నాయకత్వం ప్రజల్లో ఆశాభావం**

**మహబూబాబాద్ /మరిపెడ, ప్రతినిధి ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీలో నూతన మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఏకగ్రీవంపట్టణాభివృద్ధికి నూతన నాయకత్వం ప్రజల్లో ఆశాభావంమరిపెడ మున్సిపాలిటీలో నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా కాలం సునిత రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాఫీగా పూర్తికాగా, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ అభివృద్ధి పథంలో మరిపెడను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్‌పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి కౌన్సిలర్‌కు, నాయకులకు, ముఖ్యంగా మరిపెడ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మరిపెడ పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పారిశు ధ్య వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా బలోపేతం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పారదర్శక పరిపాలన అందించడమే తమ సంకల్పమని పేర్కొన్నారు.ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు వెల్లడించారు. పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సమర్థవంతంగా వినియోగిస్తామని, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.వైస్ చైర్‌పర్సన్ కాలం సునిత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, చైర్‌పర్సన్‌తో సమన్వయం చేసుకుంటూ పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ ప్రధాన బాధ్యత అని, ప్రతి సమస్యను గౌరవంగా తీసుకుని వేగంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ ఏకగ్రీవ ఎన్నికతో మరిపెడ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపిరి లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాయకత్వం సమన్వయంతో ముందుకు సాగితే పట్టణం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు. నూతన నాయకత్వం మార్గదర్శకత్వంలో మరిపెడ పట్టణం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మున్సిపల్ చైర్‌పర్సన్‌గా విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా కాలం సునిత రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాఫీగా పూర్తికాగా, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ అభివృద్ధి పథంలో మరిపెడను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్‌పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి కౌన్సిలర్‌కు, నాయకులకు, ముఖ్యంగా మరిపెడ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మరిపెడ పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా బలోపేతం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పారదర్శక పరిపాలన అందించడమే తమ సంకల్పమని పేర్కొన్నారు.ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు వెల్లడించారు. పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సమర్థవంతంగా వినియోగిస్తామని, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.వైస్ చైర్‌పర్సన్ కాలం సునిత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, చైర్‌పర్స న్‌తో సమన్వయం చేసుకుంటూ పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ ప్రధాన బాధ్యత అని, ప్రతి సమస్యను గౌరవంగా తీసుకుని వేగంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ ఏకగ్రీవ ఎన్నికతో మరిపెడ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపిరి లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాయకత్వం సమన్వయంతో ముందుకు సాగితే పట్టణం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని కౌన్సిలర్లు అభిప్రా యపడ్డారు. నూతన నాయకత్వం మార్గదర్శకత్వంలో మరిపెడ పట్టణం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందనే నమ్మకం వ్యక్తమవు తోంది.వివిధ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం గారూ.... మీరు మొదలుపెట్టిన ఆటను నేను ముగింపునిస్తా

**బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి సీఎం, మంత్రులు చేసిన కుట్రలన్నీ తెలుసు**
**కంటికి కన్పించిన కుట్రలెన్నో చేశారు...**
**బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల ఎదుట వాళ్ల కుట్రలు పటా పంచలైనయ్**
**కొంతమంది చిటెకెలు వేసి ఇది రాజకీయం అని హేళన చేశారు...చివరకు ఏమైంది?**
**చివరకు మీరు (సీఎం) సాధించిందేమిటి?**
**మీ మధ్య జరిగిన చీకటి ఒప్పందాలేమిటి?**
**రేవంత్ రెడ్డి....6 గ్యారంటీల అమలుపై ఇక రిక్వెస్టుల్లేవ్...**
**మీ మెడలు వంచేదాకా పోరాడుతూనే ఉంటాం**
**కరీంనగర్ వేదికగా బండి సంజయ్, బీజేపీ సైనికుల దమ్ము ఏందో చూపిస్తాం**
**కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేయాలనే కార్యకర్తల కల నెరవేరినందుకు వెరీ హ్యాపీ**
**సీఎం రేవంత్ సహా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...**
**నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు**







**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి గారూ.... మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయని కుట్రలు లేవు. అయినా బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు మీ కుట్రలన్నీ పటాపంచులైనయ్. క్రికెట్ లో ఇండియాపై పాకిస్తాన్ ఘన విజయం సాధించినట్లుగానే, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో... మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెబుతున్నా... మీరు అనవసరంగా, అప్రజాస్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు. ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం... నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే....కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్యామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినందనలు తెలియజేస్తున్న. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారు. ఆ కల సాకారమైన ఈరోజు చాలా సంతోషంగా ఉంది.నిన్న క్రికెట్ లో పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం సాధించింది. కరీంనగర్ గడ్డపై జరిగిన ఈ మున్సిపల్ కబడ్డీ ఆటలో ఇతర పార్టీలన్న కుట్రలు చేసినా బీజేపీ మేయర్ కప్ గెలుచుకుంది. బీజేపీని ఓడించేందుకు చెప్పలేని, కంటికి కన్పించని కుట్రలెన్నో జరిగాయి. అధికారం చేతిలో ఉంది కదా అని... బీజేపీ 30 సీట్లు సాధించినా, ఇండిపెండెంట్లు మావైపు ఉన్నా... మమ్ముల్ని ఓడించేందుకు కుట్రలు జరిగాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ కలిసి రెండ్రోజులుగా జరుగుతున్న కుట్రలను చూసి ప్రజలే విస్తుపోయారు. ఇన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకుంటున్నారా? అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరిగింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగాలన్నా, తెలంగాణ వచ్చినా కరీంనగర్ వేదికగా మార్పు మొదలైన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకుంటే రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ ఒక్కటై కుట్ర చేశాయి. కానీ మేం ప్రజల సహకారం, అమ్మవారి ఆశీస్సులతో ఆ కుట్రలన్నీ భగ్నం చేశాం.2005లో ఇదే రోజున నేను కార్పొరేటర్ గా తొలిసారి ఎన్నికైనప్పుడు ఎంతో సంతోషపడ్డా. మళ్లీ ఈరోజు ఇదే కార్పొరేషన్ పై మేయర్ పీఠాన్ని బీజేపీని దక్కించుకున్నందుకు అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉంది. మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. మా మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు గుణవంతులు, నీతిమంతులు... అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తారు. కార్పొరేషన్ లో అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే మా లక్ష్యం. ఇందుకోసం అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నా. కరీంనగర్ అభివృద్ధి విషయంలో ప్రజలు లేటైనా లేటెస్టుగా తీర్పునిచ్చారు. అధిక మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసి కరీంనగర్ కు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా.బాధాకరమైన విషయం ఏంటంటే... బీజేపీకి మేయర్ పదవి రాకుండా ఉండేందుకు జరిగిన కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భాగస్వాములు కావడం ఆశ్చర్యం కలిగించింది. గత రెండ్రోజులుగా అనేక కుట్రలు చేశారు. ఇబ్బంది పెట్టారు. నేను నమ్ముకున్న అమ్మవారి ఆశీస్సులు, ఎములాడ రాజన్న, కొండగట్టు అంజన్న, పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవార్ల దీవెనలతో వాటిని అధిగమించినం.నేనడుగుతున్నా... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్యామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మున్సిపల్ ఎన్నికలకు ముందు వాళ్లు(కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం) ఆట స్టార్ట్ చేశారు. బీజేపీ ఆ ఆటకు ముగింపు ఇవ్వబోతున్నా. ముఖ్యంగా కాంగ్రెస్ కు ఛాలెంజ్ విసురుతున్నా... ఎక్కడికక్కడ 6 గ్యారంటీలను అమలు చేసేదాకా మీ మెడలు వంచుతాం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతనానికి ముగింపు పలుకుతాం. అందుకు కరీంనగరే వేదిక కాబోతోంది. గత రెండ్రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్రలను చూసి మేం భయపడలే. కనీస వ్యూహం, ఎత్తుగడలకు లేకుండా వ్యవహరించిన తీరును చూసి మేమంతా నవ్వుకున్నాం. ఈ విషయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల పంథాను చూసి అభినందించకుండా ఉండలేకపోతున్నా. ప్రజాస్వామ్య తీర్పును శిరసావహించాలనే ఉద్దేశంతో పార్టీ నిర్ణయానికి భిన్నంగా వ్యవహరించిన తీరు గొప్ప విషయం.ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోవడానికి, బీజేపీ సైనికులను అడ్డుకోవడానికి హైదరాబాద్ శివారులోని లియోనియో రిసార్ట్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేయని కుట్రలు లేవు. అయినా ఏం సాధించారు? ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోలేకపోయారు? బీజేపీ సైనికులను అడ్డుకోలేకపోయారు? కాంగ్రెస్ మేయర్ ఎన్నికలో ఎలాంటి కుట్ర లేదని, కాంగ్రెస్ కు సంబంధం లేదని ముఖ్యమంత్రి చెప్పే దమ్ముందా? మీ కుట్ర ఉందని నేను నిరూపిస్తా.కరీంనగర్ మేయర్ ఎన్నిక విషయోం పూర్తిగా సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు పత్ర్యేక ధన్యవాదాలు. ఈ విషయంలో ఆయన చేయని సాయం లేదు. హ్యాట్సాఫ్... జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సహకరించారు. వారికి ధన్యవాదాలు. కరీంనగర్ గెలుపుకు ప్రధాన కారణం నరేంద్రమోదీ ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధే కారణం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారం మరువలేనిది. వీరితోపాటు కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణసహా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతో సహకారం అందించారు. ముఖ్యంగా ఇతర జిల్లాల నుండి బీజేపీ కార్యకర్తలు వచ్చి కరీంనగర్ లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తీరు అభినందనీయం.

# పక్కా నీటి ప్రణాళికలే మేలు !




పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ఃరాష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాత లను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గు చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్ధంగా సాగాల్సిన విషయం. ఇందకు ప్రణాళికలు రచించి ముందుకు సాగితే మంచిది. అది వ్యవసాయపరంగా విప్లవాత్మకంగా మారుతుందనడంలో సందేహం లేదు.



# ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం

ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటీష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు
విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# 22న ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి రెండో పాట




ఏపీ ఉప ముఖ్యమంత్రి, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్‌పై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది మార్చి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన తొలి పాట 'దేఖ్లేంగే సాలా' ఫ్యాన్స్‌ను ఫిదా చేయగా.. ఇప్పుడు రెండో సింగిల్ విడుదలకు చిత్రబృందం సిద్ధమైంది. ఆరా ఆఫ్ ఉస్తాద్ పేరుతో రానున్న ఈ పవర్‌ఫుల్ యాంథమ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా తాజాగా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. యాక్షన్, ఎమోషన్, ఫ్యామిలీ డ్రామా మిక్స్‌తో ఈ చిత్రం భారీ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ ఎదుట భారీ జనసముద్రం కనిపించడం ఆకట్టుకుంటుండగా.. ప్రస్తుతం అది సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. గబ్బర్ సింగ్ తర్వాత పవన్ –హరీష్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం, పైగా డీఎస్పీ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# చిరంజీవి చేసిన సాయం చాలా గొప్పది

తెలుగు సినీ పరిశ్రమలోకి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎంట్రీ ఇచ్చి మెగాస్టార్ స్థాయికి ఎదిగారు చిరంజీవి. ఎంతో మందికి ఆయన ప్రస్థానం ఓ స్ఫూర్తిదాయకం. అంతేకాదు, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నటుడు సాయి కుమార్ మాట్లాడుతూ... చిరంజీవి గొప్పదనాన్ని ప్రశంసించారు. అప్పట్లో పవన్ కల్యాణ్ మొదటి సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' రిలీజ్‌కు సిద్ధంగా ఉండగా... సాయికుమార్ హీరోగా నటించిన చిత్రం 'పోలీస్ స్టోరీ' తెలుగులో డబ్ అయ్యి రిలీజ్ కావాల్సి ఉంది. సాయికుమార్ డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానే గుర్తింపు పొందారు కాబట్టి, తెలుగులో హీరోగా మార్కెట్ లేదని భావించారు. దీంతో, మీరు ఈ సినిమాను ప్రమోట్ చేస్తే బాగుంటుందని చిరంజీవిని అడిగారు. అయితే, తమ విన్నపాన్ని తొలుత చిరంజీవి సున్నితంగా తిరస్కరించారని సాయికుమార్ తెలిపారు. తాను బాగుందని చెబితే సినిమాకు ప్రేక్షకులు వస్తారని... కానీ, సినిమా బాగోకపోతే తనను తిట్టుకుంటారని చిరంజీవి అన్నారని చెప్పారు. కానీ, తాను పట్టుబట్టడంతో చిరంజీవి సినిమా చూశారని... ఆ తర్వాత తన నటనను అభినందించడమే కాకుండా... ప్రమోషన్ కోసం ఒక వీడియో కూడా చేశారని తెలిపారు. ఆ వీడియో వల్ల 'పోలీస్ స్టోరీ'కి భారీ ఓపెనింగ్స్ వచ్చాయని సాయికుమార్ వెల్లడించారు. ఇప్పుడు ఆ జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటూ సాయికుమార్ గర్వంగా చెబుతూ... "ఒక పక్క తమ్ముడి సినిమా రిలీజ్ ఉండగా... మరో పక్క చిన్న సినిమాను, యంగ్ యాక్టర్‌ను ఎంకరేజ్ చేయడం చిరు గారి గొప్పదనం" అని కితాబునిచ్చారు.

# సిద్ధూతో క్రేజీ డైరెక్టర్



స్టార్ బాయ్ సిద్ధూ డీజె టిల్లు, –టిల్లూ స్క్వేర్ సినిమాలతో తనదైన మార్కు క్రైమ్ కామెడీ సినిమాలని అందించిన బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్‌లని సొంతం చేసుకున్నాడు. మంచి మార్కెట్‌ని ఏర్పరచుకున్న సిద్ధూ జొన్నలగడ్డ ఆ తరువాత స్పై కామెడీ డ్రామా అంటూ చేసిన –జాక్–, రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో చేసిన –తెలుసు కదా– చిత్రాలు బ్యాక్‌టు బ్యాక్ బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశకు గురి చేశాయి. ప్రస్తుతం రవికాంత్ పేరేపు డైరెక్ట్ చేస్తున్న మూవీలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.ఇదిలా ఉంటే సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా సక్సెస్‌లని సొంతం చేసుకుని క్రేజీ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరితో కలిసి సిద్ధూ జొన్నలగడ్డ ఓ క్రేజీ ప్రాజెక్ట్ని చేయబోతున్నాడని తెలిసింది. ప్రస్తుతం వెంకీ అట్లూరి కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా ఓ భారీ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. –ప్రేమలు– ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి –విశ్వనాథం అండ్ సన్స్– అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలు పెట్టారు.ఈ నేపథ్యంలోనే వెంకీ అట్లూరి ఫస్ట్ టైమ్ స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డతో కలిసి పని చేయబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీరిద్దరు కలిసి వర్క్ చేయబోయేది థియేట్రికల్ మూవీ కోసం కాదని, వెబ్ సిరీస్ కోసమని తెలిసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్ కోసం వీరిద్దరు కలిసి వర్క్ చేయబోతున్నారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నట్టుగా టాలీవుడ్ వర్గాల కథనం.ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్‌ని జోడించి సినిమాలు రూపొందించడంతో దిట్ట అని వెంకీ అట్లూరి ఇప్పటికే –లక్కీ భాస్కర్– సినిమాతో నిరూపించుకున్నాడు. లైఫ్‌లో ఓడిపోయిన ఓ ఫ్యామిలీ మ్యాన్ ఎమోషనల్ జర్నీగా ఈ మూవీని వెంకీ అట్లూరి తెరకెక్కించిన తీరు ప్రతి ఒక్కరినీ విశేషం ఆకట్టుకుంది. ఓటీటీలోనూ ఈ మూవీకి మంచి ఆదరణ లభించడం, వెంకీ అట్లూరి టేకింగ్‌కి ప్రశంసలు దక్కడంతో నెట్ ఫ్లిక్స్‌లో వీవర్షిప్ పెరిగిందట. థియేట్రికల్ రిలీజ్‌కు మించి ఈ మూవీకి ఓటీటీలో ఆదరణ దక్కింది.ఫ్యామిలీ ఆడియన్స్ ఆదరణ పెరగడంతో వెంకీ సినిమాలకు నెట్ ఫ్లిక్స్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. దానికి సిద్ధూ జొన్నలగడ్డ కూడా తోడవ్వడంతో యూత్ ఆడియన్స్ కూడా ఎట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని గ్రహించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ ఈ క్రేజీ కాంబినేషన్‌లో వెబ్ సిరీస్‌కు ప్లాన్ చేస్తున్నాడు. నెట్‌ఫ్లిక్స్ కూడా సపోర్ట్ చేస్తుండటంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి.

# సింగర్ గా మెప్పిస్తున్న రాశీఖన్నా!



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ హీరోయిన్ రాశీ ఖన్నా ఆలపించిన శివ్ కైలాషోం కే వాసి భక్తిగీతం దేశవ్యాప్తంగా విశేష స్పందనను రాబట్టుకుంటోంది. రాశీఖన్నాకు నటిగానే కాకుండా సింగర్ గా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇప్పటికే రాశీ సింగర్ గా పలు పాటలు పాడారు. అయితే ఇప్పటివరకు రాశీ పాడింది కేవలం సినిమాల్లోని పాటలే.కానీ ఇప్పుడు రాశీ దేవుని పాట పాడి అందరినీ మెప్పిస్తోంది. మహా శివుడిపై తనకున్న ఆత్మీయ భక్తిని హృదయపూర్వకంగా వ్యక్తం చేస్తూ ఆమె ఆలపించిన పాట ఆధ్యాత్మిక స్పర్శతో అందరినీ ఆకట్టుకుంటోంది. అంతేకాదు, ఈ సాంగ్ గురించి రాశీ సోషల్ మీడియా లో షేర్ చేసుకున్న ఎమోషనల్ మెసేజ్ కూడా ఫ్యాన్స్ ను కదిలిస్తోంది.ఈ పాట అహంకారాన్ని తొలగించి, అంతరంగాన్ని మేల్కొలిపి, పరమశక్తి అయిన మహా శివునికి సంపూర్ణ సమర్పణ భావాన్ని కలిగించే ప్రార్థనలా అనిపించిందని, మహా శివరాత్రి లాంటి పవిత్ర రోజున ఈ పాటను ఆలపించడం తనకు అపారమైన ఆనందాన్నిచ్చిందని రాశీ తన పోస్టులో పేర్కొన్నారు. ఇక పాటలో రాశీ గొంతులోని మృదుత్వం, భావ వ్యక్తీకరణలోని నిష్కళంకత గీతాన్ని మరింత ప్రభావవంతంగా నిలబెట్టాయి.

ఇక రాశీ కెరీర్ విషయానికొస్తే తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు, సిరీస్‌లు చేస్తూ గ్లామర్ పాత్రలతో పాటూ పాత్ర ప్రధానమైన సినిమాల్లోనూ నటించి ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు ఈ భక్తి గీతంతో మరోసారి ఆడియన్స్ ను ఆకట్టుకున్న రాశీ, యాక్టింగ్ తోనే కాదు, స్వరంతో కూడా హృదయాల్ని గెలుచుకోవచ్చని నిరూపించారు.

ప్రస్తుతం రాశీ పలు భాషల్లో బిజీగా ఉన్నారు. తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఆమె నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. ఫర్జీ సెకండ్ పార్ట్ లో కూడా రాశీ కీలక పాత్రలో కనిపించనున్నారు. బాలీవుడ్ లో తన స్థానాన్ని మరింత స్ట్రాంగ్ చేసుకునే దిశగా రాశీ అడుగులేస్తున్నారు. ఓ వైపు హీరోయిన్ గా సత్తా చాటుతూనే, మరోవైపు సింగర్ గా కూడా సత్తా చాటుతూ మల్టీ టాలెంటెడ్ హీరోయిన్ గా ఇండస్ట్రీలో రాణిస్తున్నారు.

# నాలుగు రోజుల్లో రిలీజ్.. సినిమా పేరు మార్చేశారు..

ద




సాధారణంగా సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుందంటే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో వేగం పెంచుతుంది. వివిధ ఛానెల్‌కి ఇంటర్వ్యూలు ఇస్తూ.. పాటలు, టీజర్, ట్రైలర్‌లు విడుదల చేస్తూ.. హంగామా చేస్తారు. కానీ, ఓ సినిమా మాత్రం విడుదలకు మరో నాలుగు రోజులు ఉండగా.. ఏకంగా సినిమా టైటిల్‌నే మార్చేశారు. ఆ సినిమానే సుహాస్, శివానీ నాగరం జంటగా నటించిన 'హే భగవాన్'. గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది. అయితే సెన్సార్ బోర్డు ఈ సినిమా పేరు మార్చాలని సూచించింది. దీంతో చిత్ర బృందం 'హే భగవాన్' అనే టైటిల్‌ను 'హే బల్‌వంత్'గా మార్చింది. మారింది పేరు మాత్రమే అని.. వినోదం ఏ మాత్రం తగ్గదని చిత్ర నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే ఇలా సినిమా విడుదలకు ముందు చిత్రం టైటిల్ మార్చాలని ఒత్తిడి తేవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' అనే సినిమాకి కూడా టైటిల్ మార్చాలని లేకపోతే 'ఎ' సర్టిఫికేట్ ఇస్తామని సెన్సార్ బోర్డు హెచ్చరించింది. అయితే ఆ చిత్ర నిర్మాత 'ఎ' సర్టిఫికేట్ వచ్చిన ఫర్వాలేదు.. టైటిల్ మార్చేది లేదని.. అలాగే సినిమా విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో సినిమాకు బోర్డు 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చింది.